పైజెప్పిన ఆధారాదిచక్రములలో మెలగుచుండు వర్ణములయందు వెలుగుచు అతీతముగనుండు ఆత్మసందర్శనముచేత, తనువ్యసన, మనో వ్యసన, ధనవ్యసన, రాజ్యవ్యసన, ఐశ్వర్యవ్యసన, ఉత్సాహవ్యసన, సేవకవ్యసనంబులను దుఃఖసాగరంబును,

శృతి ॥ తరతిశోకం ఆత్మవిత్ ॥

అనునట్లు తరింతురు. గాన ఆత్మజ్ఞానముకొరకు సదాసద్గురుని అనన్యభక్తితో భజింపవలయునని బోధింప, శిష్యుండు.

శ్లో॥ అన్యథాశరణంనాస్తి త్వమేవశరణంమమ ।
తస్మాత్ కారుణ్యాభావేన రక్షరక్ష జనార్ధన ॥

రాగం - యదుకులకాంభోది - తాళం - చాపు.

1. ఇన్నం ఇరులొ ప్రియాదిరుప్పదేఁ హరిదాసనెన్నవా రక్షు మన్నవా - అన్నవస్తిరంగట్కూఖువనిరొరంగుల తిరిన్దల్లాడవా వృన్నై ప్పాడవా॥ ఇ॥

2. అన్నైత న్దనీయల్లామలిల్లైయెన్నదుం పొయ్యొచ్చుదో పక్షుం పోచ్చుదో - ఎన్నై యిన్దసంకటత్తి లిరుత్తలాగుమో - జగదీశనే హృషీ కేశనే ॥ ఇన్నం॥

3. ఉన్నై యల్లాలొన్నుమిల్లై మెన్నువేదంగళుకైక్కుం-ఓదవా తానోమాధవా - మున్నై యోదుంమొ ప్రియమాటి - మోసంశెయ్యాలా మోదయామూర్తియే నల్లకీర్తియే ॥ ఇన్నం॥

4. ఇవనుక్కుని నైత్తదుదవ నమ్మొత్తుదియానెన్రెణ్ణమో - ఇదు తిణ్ణమో - శివనుక్కుం కంజభవాదిగళుక్కుం తరలామో శ్రీధరా దామోదరా ॥ ఇన్నం॥

5. ఓరవంజగం పురిన్దాలునైన్న నాథనెన్రులగం ఒప్పుమో - పురైతప్పుమో - ఈరనెంజిల్లాదునక్కు కరుణానిధియెనుంపేరేదైయా వన్దోదయా ॥ ఇన్నం॥

6. పారంవారం ఉన్నైన్న రఘువీరనెన్రులగం ఓదుం వాడిక్కైక్కు- వెగు వేడిక్కై - ధీరనానాలెనదమిత్తిరరై జైయిత్తిడాయో చిన్మయా నందతన్మయా.॥ ఇన్నం॥

7. ఆగమిల్లా దన్బరగ నోగవైవారెన్రు భయమాగవా - వీర రాఘవా - దేగమిల్లైయాగిలిన్ద శేవైయిల్లై యెన్రుతానో శ్రీపతి సకల భూపతి ॥ ఇన్నం॥

8. ఎజ్ఞుం నల్లమేన్మైత్తన్దుం ఇప్పడియేన్ ఉరైశెయ్‌దాయె న్నైబ్బయే - పారాయన్నైబ్బయే - ఇంగునిఖిలరుంపడియేఱక్కడైత్తేఱ త్తొఱ్ఱ దేట్టిర్నేఽ ఇవైశాట్టిర్నేఽ ॥ ఇన్నం॥

9. పేశాదునదుపదం పెట్టుర్ం ఇన్నం పిఱన్దైజ్ఞుంపేశహా - ఆది కేశవా - కూశాదకలవియిల్ కుఱన్దై యత్తఱదాలిన్బం కొళ్లుమో సుఖం తుళ్లుమో ॥ ఇన్నం॥

10. పొయ్యెన్రగట్టియదై మెయ్యెన్రునమ్బి శెయ్యప్పోగుమో-సరి యాగుమో - నైమ్యెచ్చొరిన్దిట్టాలుం వమనోదనత్తై యుణ్ణ నేరుమో శుద్ధం శేరుమో ॥ ఇన్నం॥

11. అల్లుంపగలుం ఉన్నైన్న యడుక్కి లిదయచ్చుఖం అల్లవా ఇన్నం శొల్లవా - నెల్లుక్కు ప్పాడుపట్టాల్ వైక్కల్ తానే వారాదో నిత్యనే నిత్యశుద్ధనే ॥ ఇన్నం॥

12. శొన్నసూక్ష్మమఱిన్దు సుఖం తన్దరుళ్ వమన్దఽ సొందమే- పరమానందమే - చిన్నసామిక్కు వేఱు దిక్కిల్లై యెన్రు ననాఱింఱ్ త్తెరియుమే కృపై పురియుమే ॥ ఇన్నం॥

ఇట్టి ఆర్తిఁజెంది అనన్యభక్తిచే ప్రకాశించువారు, ముందుఁ జెప్పిన తారక సాంఖ్య అమనస్క యోగములలో ప్రథమమందు తారకయోగము నభ్యసింపవలయును. ఎట్లనగా,

పద్యము॥ కనులురెండుగురుని యనుమతిగొనిమూసి । బొమల నడిమి ద్వాదళకమలమునను । విమలదృష్టినిలిపి శమలలితాత్ముఁడై । చూడవలయు లక్ష్యశోభనముల ॥ ఇట్లుజేయుచు,

శ్లో॥ శ్రీరామరామరామేతి రమరామేమనోరమే ।
సహస్రనామతత్తుల్యం రామనామవరాననే ॥

పద్యము॥ శ్రీమనోరామ శ్రీరామరామరామ। యనుచు రమిం యింతురామునియందు రామ।నామమువరానన సహస్ర నామతుల్య । మట్లుగావునదీనినీవవధరింపు ॥ అనిశంకరుండు పార్వతికిబోధించినట్లు,

తారకనామ త్రిరావృత్తి పఠనంబుచే దేహత్రయ అవస్థాత్రయ జీవత్రయ పారిశుద్ధ్యులై సుఖించువారే భాగ్యులు.

ఈ మంత్రప్రభావము.

పద్యము॥ నిఖిలరోగంబులనిర్మూలముగఁజేయు-భవభయంబుల నెల్లపాఱదోలు । బంధనంబులపటాపంచలుఁగావించు - నోలయునాపద లనునులిమివైచు । శాత్రవవిజయంబుసతతంబుసమకూర్చు - తూలించు బహువిధదుఃఖములను । తలఁజూపకుండదుర్దశలనుతొలగించు - సకల శుభంబులసంగ్రహించు॥ పరమపావనమంగళప్రదముగాన। కలితధర్మార్థ కామమోక్షములలోన । నెసగుభక్తులకొసగినిదెద్దిలేదు । ఏమిఁజెప్పదు శ్రీరామనామమహిమ ॥ అని ఆర్యులు పలికియున్నందున,

ఈ మంత్రరాజమును సద్గురునిచే యుపదేశింపబడి రహస్యార్థ ములనెల్ల శ్రవణమనన నిదిధ్యాసములచే అనుభవమునకు తెచ్చుకొన్న వారికి దాని మాధుర్యము గోచరమగును. గనుకనే మద్గురుస్వామియు,

దాౖవిడకీర్తన. రాగం-కమాస్-తాళం-ఆది.

పల్లవి.

రామనామమేకట్కుండు-ఇన్దరస మటియారుళమేకట్టుండు॥ రామ॥

అనుపల్లవి.

కామవిషయవస్తుక్కళై యరున్ది ప్పెరుం-కళప్పడైన్ద
వాయ్‌గళుక్కుం మధురంతరుం ॥ రామ॥

చరణము.

జానకికుక్కుం సుఖంతన్దిడుంపొరుళిదు వే - సరసిజభవశివపవనతన యసుఖ-సకలయోగిగళుం ఉగన్దదాల్ ఇదుపొదువే- ఆనదాల్ తారకం అఖిలశుభకారకం - అమిదెన్రునమ్బిచిన్న-సామి తుదిక్కుం ప్రసన్న ॥ రామ॥ అని తనఅనుభవమును పాడియున్నారు.

పద్యము॥ తారకయోగము దెలియగనేరక। వేదాంతవాక్యని కురంబముచే। నూరకవాదించుచు చెడువారికి। మోక్షంబుఁగలదె వాయుకుమార ॥ అనగా,

శ్లో॥ అకారోవహ్నిరిత్యుక్తః ఉకారస్సూర్య ఉచ్యతే।
మకారశ్చంద్రయిత్యుక్త ఏతత్తారకలక్షణం ॥

అనునట్లు బ్రహ్మప్రణవమందలి మండలత్రయ మధ్యగతంబై వెలుగునది తారకము. ఆ ప్రణవార్థమగు తారకబ్రహ్మమును అనుసంధానము జేయుటయే తారకయోగము. ఇట్టి యోగారూఢుల అనుభవము నెల్లవారునుపొంది సుఖించవలయును.

దాౖవిడవృత్తము.

అచ్యుతా అమలనెన్గో అడియవర్ విసై కెడుక్కుం
నచ్చుమామరున్దమెన్గో నలంకడల్ అముదమెన్గో
అచ్చువైకట్టియెన్గో అఱుసువై అడిసిలెన్గో
నెయ్‌చ్చువై తేఱలెన్గో కనియెన్గో పాలెన్గేనో ॥

ద్రావిడకీర్తన. రాగం-హుసేని-తాళం-రూపకం.

పల్లవి.

ఎన్నమధురమైయ్యా - రామనామం - ఎన్నమధురమైయ్యా॥ ఎన్న॥

అనుపల్లవి.

కన్నలో కట్కాణ్డో కర్జూరియో పాగో
కదలిక్కనియో కమలావో ఓగో॥ ఎన్న॥

చరణములు.

1. ఆళినియో శీనియో తయిరో పాలో-అన్నముఱుక్కుంనెయ్యో వెణ్ణైయో తేనాలుం-పూశియద్రాక్షైయో తేనోశర్కరైయో-పోళియో అమ్బువడైయో తానానాలుం॥ ఎన్న॥

2. తేన్కుళ్లలో మనోహరమో ముఱుక్కో - తిరట్టుప్పాలో డిడ్డలి పాలన్నమో - నాన్కుటిక్కిలిదు లడ్డో జిలేపియో - నావల్ గొయ్యా మున్దిరిగళో ఎన్నమో॥ ఎన్న॥

3. సత్తమనాగియవుత్తిరనైప్పెట్రు - సంతోషిక్కుంతన్దై తాయి నుదరమో - ఉత్తమనాయకి తానేమాలాగుంబో - దూడలిల్ కణవ నుణ్ణుం అదరమో॥ ఎన్న॥

4. మేధావిగళాగి నిత్తియముక్తరాయ్ - విళఙ్గుం దివ్యకవిగళ్ వాక్కుక్కుం - ఆధారమాయిరుక్కిన్రదుం అల్లామల్ - ఆనందచిన్న సామిదాసనాక్కుక్కుం॥ ఎన్న॥

పంచముద్రలు.

పద్యము॥ వరుసన్ ఖేచరియన భూచరియన। మధ్యమయనంగ షణ్ముఖియనగా। వరశాంభవియనఁగల। పీధరలోపలముద్రలైదు తారకమునకున్॥

1. కనులుండుమూసిస్థిరమైన కడువిచ్చి యైన।భ్రూమధ్యమునందుచూపు మలచినిలిపి। యూర్ధ్వముఖముఁగాగ నానరజూచినది। ఖేచరియను ముద్ర కేశవర్య॥

అనగా చూపునుద్రిప్పి భ్రూమధ్యమమున చిదాకాశమునుఁ జూచుచుండుటయే ఖేచరిముద్ర.

రాగం - కాంబోది - తాళం - చాపు.

1. ఇదియేఖేచరిముద్ర ఇదినిత్యమగును - పదిలంబుగసాధింప బ్రహ్మంబేయగును ॥ ఇది॥

2. చూపునిలిచినయపుడు రూపంబుగనుపడును - చూపునూ పొకటిగా పాపయగుపడును ॥ ఇది॥

3. పాపమధ్యమునందు పరంజ్యోతిరూపమై - దీపంబుకను పడును దివ్యపురుషులకు ॥ ఇది॥

4. అనయమగు చిత్తంబు లయముజెందినపుడే - బయలులో బయలు నిర్భయలుంగనుపిన్చుౘ ॥ ఇది॥

5. బయలులోపలనున్న ప్రణవంబురంజిల్లు- వేయి రేకులమీద వెలుగుగనుపించుౘ ॥ ఇది॥

6. సత్తు అనెడివత్తి సరసత్వముగజేసి - చిత్తు అనెడి చమురు చేవత్తిముట్టించి ॥ ఇది॥

7. చిత్తమలినముబాయ శ్రీగురునిసత్కృపను - ప్రత్యక్షమేగంటి పతిగానఁబడును ॥ ఇది॥

2. పద్యము॥ లోచనములుకదలింపక। ఆచార్యోక్తస్వ నాసికాగ్రం బెపుడుౘ । గోచరముగఁజూచినవది । భూచరియనుముద్రయగునుబోధ శరణ్యా ॥

3. పద్యము॥ కనులుసగముమూసి ఘననాసికామధ్యసీమయందుఁ జూపుఁజెదరనీక - నిలిపిమీదనున్న నిటలంబుఁగాంచిన । మద్యలక్ష్యమగు కుమారతిలక ॥

4. పద్యము॥ కర్ణలోచననాసాయుగంబుమూసి । మలచిభ్రూమధ్యమమునచూపులనుమనముసిలిపివర నాదబిందుచిత్కళలఁగనుట। షణ్ముఖి ముద్రయంద్రుసజ్జనులువత్స ॥

కీర్తన. రాగం-యమకులకాంబోది-తాళం-చాపు.

1. ఇదిరాము క్తికితోవ ఇదిరాసాధించు - అదిరాబూటకము ఒప్పమరానామతికి - వదలకగురుగొల్వు టిదిరానెరనమ్మి - పదఁబడిలో చూపుచెదరనీయకురా ॥ ఇది॥

2. బొమ్మరింటిలోమంచి సొమ్మయున్నదిరా-సొమ్ముజూచేటందుకు చూటియున్నదిరా - నెమ్మదిచూటికియొక నేర్పుయున్నదిరా - నమ్మరా ఇదికంటనాటియున్నదిరా ॥ ఇది॥

3. ఆమతోవలుమూసి అందురొదవినుచు-ఏమాలుమూడన్న ఏకాంతమునను-ధీరాత్మయొకచిన్ని దిష్టిదూయుచును-కారుచీకటిలోన కదలకనిలిచి ॥ ఇది॥

4. పాలుపొంద గురుమంత్ర భూతియొదచల్లి - తెలివిచీకటిగూడ దీవిముట్టించి- భలుభల్లని తెల్లవారె భానుఁడుదయించె - అలపట్టుపగలై చుక్కలుగానుపించె ॥ ఇది॥

5. వెలయభూమిమధ్యమంచు వెలుగుదీపించె - చెలరేగికళలతో చంద్రుడుదయించె-అలరుచు ఎఱుకతో అమరిచెన్నొందె-ఇలమీదపూదోట ఏమన్నగురుఁడు ॥ ఇది॥

పద్యము ॥ అంతర్లక్ష్యముబహిరత్యంతవి । నిశ్చలసుదృష్టి యపగతపవన । స్వాంతవికారముగలయది । వింతయగుచునొప్పు శాంభవీముద్రయనన్ ॥

ఇట్టి యోగాభ్యాసముఁ జేయువారలలో ననేకులకు ననేక విఘ్నములు సంభవించుటవలన నిది సాధించుటకు శక్యముఁగాని దని శంకింప, దేహవాసన, లోకవాసన, శాస్త్రవాసనలను త్రివిధ వాసనలచేఁగలుగు ఆశలన్నియువిడిచి సద్గురుని సమీపమున నివసించి యతని పాదారవిందములయందలి యనన్యభక్తిఁగలవారై సద్భక్తి సహితముగ తారకబ్రహ్మము నుపాసనఁజేయువారికి అన్ని విఘ్నములు దూరమగును.

ద్రావిడకీర్తన. రాగం-దర్బారు-తాళం-ఆది.

పల్లవి.

పనిడరే వరుగిన్రదు - మానిడరే ॥ పని॥

అనుపల్లవి.

వానిడత్తైక్కోరి - వణఙ్గి నామప్పాగిల్
మధురమజిన్దుకొళ్ళుం చతురరావీరాగిల్ ॥ పని॥

చరణములు.

1. అజన్నైత్తరుం ఉన్ది అంబుజన్నై మత్తైగళోదుం- నిజన్నై యనవరతం భజన్నైప్పణ్ణువీరాగిల్ ॥ పని॥

2. వర్ణాశ్రమప్పడి సువర్ణాయూథకకథైయిల్ - కర్ణానందమడైన్దు సార్ణావరావీరాగిల్ ॥ పని॥

3. శుక్తియుం అనంతశక్తియుం అధిగ-విరక్తియుంతరుం రామభక్తి పణ్ణువీరాగిల్ ॥ పని॥

4. మన్నవనాగ్గినై యిన్న దెన్రఱిన్దు-చిన్నసామిదాసన్ శొన్నదఱివీరాగిల్ ॥ పని॥ అనిబోధించి గురుండుమరల,

శ్లో॥ అంతర్లక్ష్యం బహిర్దృష్టి ర్నిమేషో న్మేషవర్జితా।
ఏషాసా శాంభవీముద్రా సర్వతంత్రేషుగోపితా ॥

ఈ శాంభవీముద్రకు లక్ష్యములు మూడుగలవు:—

శ్లో॥ త్రిషులక్ష్యేషుయోబ్రహ్మ సాక్షాత్కారంగమిష్యతి।
జ్ఞానేనాదమనోవృత్త్యా లయతోరాజయోగవత్ ॥ అనగా,

వ॥ కనురెప్పలురెండు కలియమూసి నాసికాగ్రమందు చూపు నిలిపి జ్యోతిర్మయ దీపాంకురంబుగా భావించి తత్తేజంబునుఁ జూచుచుండుటయే అమావాస్యదృష్టి; ఇది అంతర్లక్ష్యము.

2. కనురెప్పలురెండు, మూడుపాళ్లుమూసి వెలపలి రెప్పపాటులేకుండునటుల మధ్యనాసికాగ్రంబునందు దృష్టియుంచి చెదరకుండ

సెటిని పిలుచున్నదానియొక్క జ్యోతిరూపంబుగా జూచుట పాథ్యమిదృష్టి ; ఇది బహిర్లక్ష్యము.

3. ముఖము కొంచమెత్తి నల్లగ్రుడ్లు పైరెప్పల యందు పోలాగుఁజేసి అడుగురెప్పలలో తెల్లగ్రుడ్లువెలుపల కనుపించులాగునుంచి చలనములేక స్థిరబుద్ధిఁగలవారై జ్యోతిర్మయాకాశంబునుఁబొడఁగని. తత్తేజోమయంబున సర్వంబునుమఱచి నిరామయంబైన బ్రహ్మనిష్ఠ మధ్యలక్ష్యంబనఁబడును.

రాగం-సౌరాష్ట్రం-తాళం-చాపు.

పల్లవి.

యోగిగావలెరా - తారకరాజ - యోగిగావలెరా॥ యో॥

అనుపల్లవి.

యోగిగావలెనఖిలభోగవిరాగియైసంసారదుఃఖ - వియోగియై. మోక్షలక్ష్మిసంయోగియై రంజిల్లుచుశివ॥ యోగి॥

చరణములు.

1. పవనంబంధించి-కుండలి ఊర్ధ్వపదముకుఁబెంచి। తవిలిషోడశదళవిశుద్ధం బవలతారకమండలమ్మునై - నవవిధంబులభ్రమించి మోగియు ప్రణవరవమునుఁ గలిసికొని శివ॥ యో॥

2. కన్నులుమూసి-సన్నపుదిష్టి తిన్నగదీసి। తన్నెరుంగక మిన్ను జూచుచు వెన్నెలన్నియునేకముగనొక - వెన్నెలై. చెలువొందివెలుగుచునున్న దీపముఁగలిసికొని శివ॥ యోగి॥

3. శిరమధ్యమ్మునను-బ్రహ్మానందం పరిపూర్ణమనను। వరసుధారసపానపరవశభరితమున్ననిరవుకొనినిరతము- పరమద్భుతాతేరియకులజుని పరమగురువరుగలిసికొని శివ॥ యో॥

వచనం॥ పదికళలుగలఅగ్నిమండల,పన్నెండుకళలుగల సూర్యమండల, పదియారుకళలుగలచంద్రమండల, ఈమూడుమండలములయం

దలి ముప్పదియొనిమిదికళలను జూచుటకు సాధనములైన అంతర్లక్ష్యముగల ఖేచరి షణ్ముఖి శాంభవి, బహిర్లక్ష్యముగల భూచరి, మధ్యలక్ష్యముగల మధ్యముద్రలలో నొకముద్రను,

పద్యము॥ సద్గురుప్రోక్తముద్రచే శ్రవణయుగము। మూసియాలింప ప్రణవంబు మ్రోయుమొదల। చిణియనుచు నంతటను చిణిచిణియటంచు। మించి గెండవమారు ఘోషించుననఘ॥

అనునట్లు బ్రహ్మప్రణవ దశవిధనాదములగు చిణినాదము చిణిచిణినాదము, ఘంటానాదము, శంఖనాదము, వీణానాదము, తాళనాదము, వేణునాదము, భేరీనాదము, మృదంగనాదము, మేఘనాదములను ఆలించి, చిద్బిందువును ఆబిందువందలి చిత్కళలను దర్శించి సుఖింపవలయు.

శ్లో॥ ఆగమార్థంతు దేవానాం గమనార్థంతు రాక్షసాం।
కురుఘంటారవంతత్ర దేవతాహ్వానలాంఛనం॥

ఇట్లు ఆలించినపిదప,

పద్యము॥ సలలితేంద్రియగోపికలువరప్రీతిచే - చనుదెంచి తను బొందిసంతసింప। బ్రహ్మాదండిలతావిభాస్వదా ధారాధి-కపికావళిమహావికాసమొంద। ప్రస్ఫుటీకృతపటుస్ఫుటకుండలీంద్రుఁడ-త్యానందకరముగ్గా నాడుచుండ। పొందుగా భ్రూమధ్య బృందావనమ్మున-ప్రత్యక్షబోధగోపాలమూర్తి॥ విమలమానసపవనహస్తములచేత। తన సుషుమ్నా మురళిలీలదాల్చి మధుర-గాన మొనరించెననగనోంకార మలఘు। వేణునాదస్వరూపమై వెలయునంత.

ద్రావిడకీర్తన. రాగం-తోడి-తాళం-ఆది.

పల్లవి.

మేఘం ఇఱంగిన వైభోగత్తై నన్రాగ
విశ్వక్కేళుం మనదాన్రాగ॥ మేఘం॥

అనుపల్లవి.

ఏకచిత్తనాగి నమ్బుం - ఇవనుళ్ళన్బైక్కణ్డు
ఇష్టవరం తన్దేనె - న్ప్రియంబుం గర్జనైకొణ్డు ॥ మేఘం॥

చరణములు.

1. దాసనామెనదు తాపతపనకిరణత్తాలే-దాగమాగక్కరుణా
సాగరత్తిలొరుక్కాలే - నేశమాయ్ త్తణ్ణీరుణ్డెన్ద్రి నీలమత్తైమొప్పాలే -
నెట్ట్రినడువిడుక్కుం నిర్మాలాకాసత్తిల్ మేలే ॥ మేఘం॥

2. భక్తియెన్నుం కైలాస పర్వతత్తినిల్ నామ - ప్పలమరంగళ్
శెవ్వైయాయ్ప్పయిరాగుంబడివామ - వెట్ట్రికోదండ ఇన్ద్రవిల్లొడుం
కమలధామ - మిథిలైవల్లియెన్నుం మిన్నలొడుం రామ ॥ మేఘం॥

3. మానస సరోవరంవాయాల్ వళ్ళియచ్చెయ్య-మతికంజత్తటి
వన్నం మగిళ్ళన్దులావివెయ్య - దీనత్వచకోరంచిదయమారి పెయ్య -
చిన్నసామిదాసన్ జీవనసాధకం ఉయ్య ॥ మేఘం॥

ఇందు జెప్పబడిన తాపము ఆధ్యాత్మిక, ఆధిభౌతిక, ఆధిదైవికమని త్రివిధంబు.

వ॥ తన శరీరమునకుఁగలుగు చలిజ్వరము తలనొప్పి మొదలగు వ్యాధులవలన సంభవించెడు బాధలననుభవించునపుడును, తన యింద్రియములకుఁగలుగు గ్రుడ్డితనము మూగతనము మొదలగునవి సంభవించునపుడును, నేను వ్యాధిగ్రస్తుఁడను గ్రుడ్డిని మూగను అని దుఃఖించుట ఆధ్యాత్మిక తాపము.

2. పంచభూతములవలన బుట్టినవై తనకు నన్యములై తోఁచెడు నరులువలనను, పులులు కుక్కలు తేళ్ళు మొదలైన జంతువులవలనను కలిగెడు బాధలచేతను, తనకు నన్యులైన భార్యలు పుత్రులు మొదలగువారికి సంభవించు వ్యాధులవలన తనకు గలుగు దుఃఖముచేతను పరితపించుట ఆధిభౌతిక తాపము.

౨. తనకు నన్యమైన ప్రపంచమునకు అతివృష్టి అనావృష్టి గలుగు టయు, పిడుగులు మంటపములు జనులుమీదబడుట మొదలగునవి సంభవించుటను తానుజూచి లోకులకిట్టి కష్టములు పుట్టుచున్న వే నాకే మికీడు మూడబోవుచున్నదో యని దుఃఖించుట ఆధిదైవికతాపము.

తాను దేహేంద్రియాదులకు విలక్షణుఁడు నిర్మలుఁడు నిరా కారుఁడని దెలియక పైఁజెప్పబడిన తాపత్రయములచే దహింపబడు నపుడు శ్రీగురునియొక్క అపార కరుణచే ఆత్మారామమేఘము దహ రాకాశమున వర్షించిన, తాను దేహేంద్రియాదులకు సాక్షినని జ్ఞానో దయముచే, తనకు నిట్టి తాపములు చల్లారును. ఈ తాపత్రయమ్ము సాక్షినగు నాకు లేదని తెలియుఁగువారే జీవన్ముక్తులు.

శ్లో॥ బహూనాంజన్మనామంతే జ్ఞానవాన్ మాంప్రపద్యతే ।
వాసుదేవస్సర్వమితి సమహాత్మాసుదుర్లభః ॥

అనునట్లు బహుజన్మసంసిద్ధియైనగాని స్వాతిరిక్తవస్తు సత్వజ్ఞాన శూన్యమైన బ్రహ్మజ్ఞానము గలుగనేరదు. అంతపర్యంతము జననమర ణములను అలలుగల సంసారనదీప్రవాహమందు మునుగుచు తేలుచు తాపత్రయబాధ జీవునివదలదు. గనుక తాను పూర్వజన్మములయందుఁ జేసిన పుణ్యాపాపమిశ్ర కర్మఫలములైన సుఖదుఃఖములను,

శ్లో॥ అవశ్యంఅనుభోక్తవ్యం కృతంకర్మ శుభాశుభం ॥

అనునట్లు అనుభవించే తీరవలయునని మనశ్చలనములేక,

పద్యము॥ ఏకాలంబున నేవయస్సున నరుండేపూర ఏభూమిలో। ఏకర్మంబుసమాచరించవలెనో ఏమ్మెమ్ముచేసెగాడునో। ఆకాలంబున ఆవ యస్సున నరుండాపూర ఆభూమిలో। ఆకర్మంబు సమాచరించునుఁ గదా తథ్యంబు రాజోత్తమా ॥

పద్యము॥ ఎచ్చటజన్మభూమి తనకెచ్చటజీవనమెందుసౌఖ్యమో। ఎచ్చటఖేదమో మరణమెచ్చట సంపదలెందుగల్గునో। అచ్చటకేద్చువాని విధి అంబుజగర్భునికైనశక్యమా। వచ్చెడికీడుమేల్లోకరివల్ల వచ్చెననంగ వచ్చునే ॥

అని బోధించుచు; సర్వకాల సర్వావస్థలయందును భవసాగర మును దాటించు ఆత్మారామునియందే తమ చిత్తమును సుస్థిరముగ నుంచి కృతార్థులై యుండవలయును.

దాక్షిడకీర్తన. రాగం-బ్యాగ్-తాళం-ఆది.

పల్లవి.

రామనైమఱవాదే - మనదే - రామనైమఱవాదే॥ రా॥

అనుపల్లవి.

కోమళమాయెవర్ భాషిత్తాలుం
కోపంకొండెవర్ గళ్ ద్వేషిత్తాలుం॥ రా॥

చరణములు.

1. ఎవర్ గళెడుత్తెతిన్దుభూషిత్తాలుం - ఎవర్ గళడుత్తతిన్దు భూషిత్తాలుం - అవమాంభవక్కడల్ శోషిత్తాలుం - అల్లదధిగమాగ ఘోషిత్తాలుం॥ రా॥

2. తొన్దిరవుగళ్ తొడుత్తవర్ కొట్టత్తాలుం - తోణుంఅభీష్ట మెల్లాంపట్టత్తాలుం - ఇన్దిరియంగళ్ వెళియినిలిట్టత్తాలుం - ఇష్టదేహం పుట్టవాయ్ ప్పుట్టత్తాలుం॥ రా॥

3. బంధుజనంగళెల్లాం కప్పిత్తాలుం-పరిజనంగళుం ఆగ్గినైయప్పి త్తాలుం-ఎన్తుణైమెన్రెడుత్తెవర్ ముప్పిత్తాలుం - ఇల్లాళుం అలక్ష్య మాయ్ప్పప్పిత్తాలుం॥ రా॥

4. అన్బనెన్రుకొండాడీయుగన్దాలుం-ఆశైప్పగైయినాలలైన్దునొన్దా లుం-ఇన్బతున్బంగళై మెపర్ తన్దాలుం-ఎన్దవేళైయిలెదువన్దాలుం॥ రా॥

5. దుష్టకరుమంగళై త్తొగుత్తు మెన్నైలుం - స్వరూపలాభత్తై యడైన్దవన్ పోలుం-శిష్టవేడంకొండ తిరుడనెనాక్షిలుం-చిన్నసామియెన్రా లుం ఒరుకాలుం॥ రామ॥

అనిబోధించి గురుండు మఱల,

పద్యము॥ ప్రతనుప్రాణమనో(గస్థిత బుద్ధియే। బిందువందుచె లగెడి ఆత్మప్రతిబింబమే। కళ పవనోన్నత ఘోషమే। సుమ్ము ప్రణవ నాదమువత్సా ॥

అనగా ప్రాణవాయుఘోషమే ప్రణవనాదము ఇదియె అకారము; మనస్సునకు అగ్రమందుండుబుద్ధియే బిందువు ఇదియే ఉకారము; ఇందు ప్రతిబింబమైన ఆత్మయేకళ ఇదియే మకారము: ఈ మూడుఁ గూడిన ప్రణవమే తారకంబు.

శ్లో॥ పంచభూతాదిసంయోగా జ్ఞాయతే నాదసంజ్ఞికం।
హృచ్చిత్తబుద్ధిసంయోగా జ్ఞాయతే బిందుసంజ్ఞికం ॥
క్షేత్రజ్ఞజీవచైతన్యం కళానామేతివిశ్రుతః।
బిందునాదకళాతీతం ప్రణవం మోక్షదాయకం ॥

పద్యము॥ ఆనాదబిందుకళల జ్ఞానంబడుచు। వానిగనుపురుషుఁడె ప్రజ్ఞాన। ఘనుఁడైనరాముఁడు నానావిధ। తత్త్వములకు నాథుఁడుపుత్రా॥

అని బోధించి తనయనుభవము దెలుపుట:—

కీర్తన. రాగం-కల్యాణి-తాళం-రూపకం.

పల్లవి.

నేజూచినానే - బ్రహ్మమునాలో ॥ నే॥

అనుపల్లవి.

నేజూచినానమ్మ నెలతరో తారక
రాజయోగమునందు రంజిల్లుసద్గురుని ॥ నే॥

చరణములు.

1. కన్నులనడుమను సన్నబిలంబులో-నున్నతమైనట్టి పున్నమ చంద్రుని ॥ నే॥

2. చూపులలోపల పాపలనడుమను-వ్యాపించివెలిగేటి అపరం జ్యోతిని ॥ నే॥

3. పాలభాగమునందు నీలజ్యోతులనడుమ - వాలలాడుచున్న వరలింగమూర్తిని ॥ నే॥

4. చక్షురాగ్రమునందు అక్షయవీధిలో - నిక్షేపముగవెలిగే సాక్షీభూతమునాలో॥ నే॥

5. చందమామనడుమ కుందసాకృతియేమో - ఆనందముగవెలిగె హరిపోతులూరయ్యను ॥ నే॥

ధ్రావిడవిరుత్తం.

పంగయక్కణ్ణనెన్గో పవళచ్చెవ్వాయనెన్గో
అంకదిరడియనెన్గో అంజనవణ్ణనెన్గో
శెంకదిర్ముడియనెన్గో తిరుమరుమార్బనెన్గో
శంఖుచక్కరత్తనెన్గో జాతిమాణిక్కత్తైయే.

ద్రావిడకీర్తన.

రాగం - పరెజు - తాళం - ఆది.

పల్లవి.

ఎన్నశొల్వేన్ ఐయ్యన్ అళగు - ఇంగుదానేనీపళగు॥

అనుపల్లవి.

మున్నంకానమునిగళినమే - మోహిత్తదనైయూహిత్తుమనమే॥ ఎన్న॥

చరణము:

బిరమనాదిదేవర్గళుం ఏకో - బిత్తురుగుం గుణమదనాల్కా కో-దరశయనన్ తన్నురువంపాగో-సర్కరైయో చిన్నసామినాన్ఓగో॥

శ్లో॥ దేహేతుపశ్చిమేభాగే వీణాదండాఖ్యదేహభృత్।
దీర్ఘాస్థిమూర్ధపర్యంతం బ్రహ్మదండీతికథ్యతే ॥

శ్లో॥ తస్యాంతేసుషిరంసూక్ష్మం బ్రహ్మనాడీతిసూరిభిః ।
ఇడాపింగళయోర్మధ్యే సుషుమ్నా సూక్ష్మరూపిణీ ॥

అనగా శిరోమణియగు సుషుమ్నానాడియందు “ సర్వంప్రతీ ష్ఠితంతస్మిన్ ” అనునట్లు ఆపోజ్యోతియై వెలుగు ఉత్కృష్టమైన తేజస్సును, నామరూపాత్మకమగు దృశ్యప్రపంచము నతిక్రమించి అపుడపుడు కారణోపాధియగుమాయను దూరముగఁజేయుచు జూచి తన్మయుమై యుండవలయును.

పద్యము ॥ శ్రీకల్యాణ గురూపదేశరసమై తేజప్రవాహంబునై। లోకాలోకములెల్లనిండిఘనమై లోమఁద్రనిద్రైనురా। నీకంబుఁగను శ్రోవకాదిగతియై నిక్షేపమైనిత్యమై। రాకల్పోకలు లేక తావెలుగు సద్బ్రహ్మంబు కేమ్రెముక్కడక ॥

హం స వ ర్ణ న.

వ॥ సర్వదృశ్యములకుసాక్షియగు శ్రీరామతత్వమే హకారంబు; మహావికారియై దృశ్యరూపిణియగుప్రకృతియే సకారంబు; దీని మధ్యగతబిందువే జీవుఁడు.

పద్యము ॥ వినుమాపురుషప్రకృతులఘన। తాదాత్మ్యంబుమధ్యగతబిందువుగా। వునహంసయనగజీవుండనిల। మనోయుక్తుఁడగు నతఁడు వెలుంగున్ ॥

వ॥ ఇందుఁజెప్పబడినతాదాత్మ్యము త్రివిధంబు:—

1. చిత్తు అహంకారమందుప్రతిబింబించి ఆప్రతిబింబమును అహంకారముంగూడి తప్తాయఃపిండమువలెనొక్కటై చిత్తువలెతోచును; ఆచిత్ ప్రతిబింబముఁనఁగూడిన యహంకారమునకు ఆప్రతిబింబముతోడి తాదాత్మ్యము సహజన్యతాదాత్మ్యమనంబడును.

2. ఆచిత్ ప్రతిబింబమునుఁగూడి చిత్తువలెఁదోచునట్టి యహంకారము స్థూలదేహముతోడితాదాత్మ్యము, జాగ్రత్ భోగమైనకర్మముజనించునపుడుజనించి ఆకర్మమునశించెనేని తానునునశించును; ఈ కారణంబువలన స్థూలదేహము చేతనంబువలెఁదోచును; ఇదియే కర్మజన్యతాదాత్మ్యమనంబడును.

3. నేను బ్రాహ్మణుఁడను శూద్రుఁడను సన్యాసిని గృహస్థుఁడను అను చిత్తవృత్తులతోఁగూడియుండెడు అహంకారబలత్కారమైన సాక్షితోడి తాదాత్మ్యము భ్రాంతిజన్యతాదాత్మ్యమనంబడును.

ద్రావిడకీర్తన. రాగం - బ్యాగ్ - తాళం - ఆది.

పల్లవి.

భ్రాంతిపోల్లాదె - జీవత్వ భ్రాంతిపోల్లాదె॥

అనుపల్లవి.

శాంతియిల్లామల్ చంచలమేర్కు౦ - జగత్తై నానావిధమాయ్ ప్పార్కు౦॥ భ్రాంతి॥

చరణము.

ఇరున్దునడన్దుకిడన్దెళున్దిడుం ఇన్ద దేహంజడమెన్రు - తెరిన్దుకొళ్ళామల్ హితాహితంగళై దేహంశెయిదదెన్రునిన్రు। పొరున్దుంతన్నిలై పూన్డు మెయ్జ్ఞాన-బోధంకొణ్డు పరిపూరణవాన - పెరుంశరీరప్పొరుళ్ మయమోన - బ్రహ్మానంద విరోధియాన॥ భ్రాంతి॥

వ॥ అనఁగా సర్వాధిష్ఠానమైన ఆత్మస్వరూపము తాననియెఱుంగనందున ఈ భ్రాంతిజన్యతాదాత్మ్యముఁగలిగెను. ఎవ్వరు తాదాత్మ్యత్రయమును సద్గురుసన్నిధినివిచారించి యిది యహంకారాదులకు గాని సాక్షియు నిర్వికారియు అసంగుఁడునైన తనకు లేదనియెఱుంగుదురో వారే రాజయోగులు.

రాగం - లలిత - తాళం - ఆది.

1. సువ్వీరాజయోగికిని సువ్వీముక్తికాంతకును-సువ్వీయనుచు పాడరే సుదతులందరు॥ సువ్వీ॥

2. శ్రీకరంబుగాను నేఁడు శివునికల్యాణమిప్పుడు - శ్రీకైలాసమందు జేయుచుండిరి॥ సువ్వీ॥

3. అండపిండమనెటిబ్ర హ్మాండమధ్యమేడలోను - విష్ణురుద్రు డజునితోటి వియ్యమందిరి॥ సువ్వి॥

4. ముక్తికాంతతోనుగూడి మూలపీటియందునెక్కి - భక్తి హెచ్చిఐక్యమిచ్చె పాపరావె॥ సువ్వి॥

5. ఓంకారలక్ష్మిరావె ఓం ఆపోజ్యోతిరావె - సాకారచెలియ రావె సత్తురావె॥ సువ్వి॥

6. కోటిశబ్దునాదురావె కోటిమూలదంచుదాము - సూక్షిబిం దుసుందరిరావె సుమనరావె॥ సువ్వి॥

7. స్వాతికాకళయురావె సాంఖ్యతారకాంగిరావె - సదయ అమనస్కరావె శాంభవిరావె॥ సువ్వి॥

8. చతురాక్షరిచక్రిరావె షడాక్షరిముద్రిరావె - విదితదశాక్ష రిరోరావె విమలరావె॥ సువ్వి॥

9. ద్వాదశాక్షరిరోరావె దైవషోడశాక్షరిరావె - తత్త్వద్వాద శగాదిలోను దంచుదాము॥ సువ్వి॥

10. ప్రకృతివడ్లువికృతివడ్లు ప్రళయవడ్లుపంచవడ్లు - సుకృతివడ్లు సూర్యవడ్లు సూచిపొయ్యరె॥ సువ్వి॥

11. కర్మవడ్లువిషయవడ్లు జ్ఞానాజ్ఞానవడ్లు - ధర్మవాయువడ్లు దెచ్చి మరియుంబొయ్యరె॥ సువ్వి॥

12. ఈషణత్రయపువడ్లు వేషషడ్వర్గువడ్లు- దూష్యభావికార వడ్లు దుర్మతవడ్లు॥ సువ్వి॥

13. నీటుగాషడూర్మివడ్లు నిత్యషడ్భ్రమలవడ్లు - విస్ఫుటష్ట పాశవడ్లు ఇంద్రియవడ్లు॥ సువ్వి॥

14. తాపత్రయపువడ్లు తత్త్వపంచవింశతివడ్లు- అష్టగర్భమత్త ఫువడ్లు అడవివడ్లు॥ సువ్వి॥

15. జ్ఞానేంద్రియముసలం జ్ఞానకంకణంబుగట్టి - నిదానసిద్ధాసనమందు దంచుదాము॥ సువ్వి॥

16. ఖేచరిముద్రతోటి కీలుపొట్టూడదంచి- మంచిసన్నబియ్యమిపుడు ఘరియుచెయ్యరే॥ సువ్వి॥

ఇట్లు రాజయోగులకు సువ్విపాడమనుచు, గురుండుమఱల

శ్లో॥ షట్ఛతానిగణేశాయ షట్సహస్రం స్వయంభువే।
విష్ణవేషట్సహస్రంతు షట్సహస్రం పినాకినే।
సహస్రంఆత్మనేచైవ సహస్రం పరమాత్మనే।
సహస్రంఏకంగురవే అర్పయామి కృతంజపం॥ అనగా,

వ॥ గుదస్థానంబున వ శ ష స చతుర్వర్ణగంబై,చతుర్దళయుక్తంబై, తప్తకాంచనపుష్పసన్నిభంబై,పృధ్వీమందిరంబై, ఘ్రాణకారణంబై, మూలాధారచక్రంబు రంజిల్లునందు వినాయకునకు 600లును; లింగస్థానంబున బ భ మ య ర ల షడ్వర్ణగంబై, షడ్దళసమన్వితంబై, రక్తవర్ణంబై, ఆపోమందిరంబై, రసనాకారణంబై, స్వాధిష్ఠానచక్రంబు రంజిల్లునందు చతుర్ముఖునకు 6000లును; నాభిస్థానంబున డ ఢ ణ త థ ద ధ న ప ఫ దశవర్ణగంబై, దశదళసమన్వితంబై, పీతవర్ణంబై, తేజోమందిరంబై, నేత్రకారణంబై, మణిపూరకచక్రంబు రంజిల్లునందు శ్రీమహావిష్ణునకు 6000లును; హృదయస్థానంబున క ఖ గ ఘ ఙ చ ఛ జ ఝ ఞ ట ఠ ద్వాదశవర్ణగంబై, ద్వాదశదళసమన్వితంబై, శ్వేతవర్ణంబై, వాయుమందిరంబై, త్వగింద్రియకారణంబై, అనాహతచక్రంబు రంజిల్లునందు రుద్రునకు 6000లును; కంఠస్థానంబున అకారాదిషోడశ వర్ణగంబై, షోడశదళసమన్వితంబై, నీలవర్ణంబై, ఆకాశమందిరంబై, శ్రోత్రకారణంబై, విశుద్ధచక్రంబు రంజిల్లునందు జీవాత్మునకు 1000న్ను; భ్రూమధ్యస్థానంబున హం క్షం అను ద్వివర్ణగంబై,ద్విదళసమన్వితంబై,మాణిక్యవర్ణంబై, అంతఃకరణమునకును తద్వృత్తులగు కర్తక్రియహేతువులను బాహ్యత్రిపుటుల్ను, జ్ఞాతృజ్ఞానజ్ఞేయములను అంతరత్రిపుటుల్ను,

ద్రష్టు దర్శన దృశ్యములను మధ్యత్రిపుటులు ఈ నవవిధసంస్కారములు, లేక, అంతరనవవిధప్రపంచమునకు మందిరంబై, ఆజ్ఞాచక్రంబు రంజిల్లు నందు పరమాత్మునకు 1000ను; బ్రహ్మరంధ్రస్థానంబున ఓంకార వర్ణగంబై, సహస్రదళసమన్వితంబై, కోటిసూర్యప్రకాశమానంబై, అంతఃకరణమునకును తద్వృత్తులకునువిలయస్థలంబై, సహస్రారచక్రంబు రంజిల్లు నిందు శ్రీగురుస్వామికి సహస్రంబును ఇట్లుప్రతిదినంబు శ్రీగురూపదేశ ముద్ర మంత్ర ధ్యానక్రమపూర్వకంబుగా సమర్పించుయోగి బ్రహ్మవేత్తదర్శనముచే జ్ఞానవంతుడై జీవన్ముక్తుఁడగును.

ద్రావిడవిరుత్తం.

అల్లల్పడుం ఓరొన్బదు వాసల్ పెరువాసల్
ఆరుంఅఱివార్గళ్ అఱియార్గళ్ శొరువాసల్
శొల్లప్పడు తిల్లైచ్చిఱువాసల్ పడిమీదే
శూక్ష్మంపలకరణాదిగళ్ వాక్ష్మంమణివాసల్
తిల్లైప్పదియఱుగే యడైయాళమెనలాగుం
శేరుంకనికాణుం పశితీరుం పరత్తోడుం
శెల్లప్పడుం అల్లల్పలనూల్ కట్టిదినాలే
శిన్నంశిఱువాసల్ పుగలామో శొలుమనమే.

దావిడకీర్తన. రాగం - కళ్యాణి - తాళం - ఆది.

పల్లవి.

తిరుముక్కూడలిల్ తీర్థమాడినానే - పళ్లియశీవరత్తైక్కణ్డేనే॥

అనుపల్లవి.

ఒరుముక్కూడలుమట్టొరుముక్కూడలుంపోగ- ఇరుముక్కూడలైయుం ఇఱన్దు పునిదనాగ॥ తిరు॥

చరణములు.

1. కువలయ త్తిల్ శిఱన్ద కుత్తనూరిల్ నిన్రు - వివహారప్పదమె సుం వెంగళత్తూర్ శెన్రు - అవమాగుంకామప్పా లాట్ట్రియుం తాణ్డి సన్రు - తవప్పగైయాంశీన విషాట్ట్రియుంతాణ్డియిన్రు॥ తిరు॥

2. ఆశైయాంవేగవతి ఆట్ట్రియుంతాణ్డివిట్టు - మూశిఁదవుం మోహక్కచ్చి మానగర్ పుఱప్పట్టు - వాసమదాదిదణ్డు శివఠంవిట్టెన్న మునట్టు - కాశినియిల్ వారాద సంకల్పంపణ్ణినదైత్తోట్టు॥ తి॥

3. శొన్నపొరుళఱిన్ద శుద్ధచిత్తరాయ్ప్పణ్డు - తున్సుంభవం ఒట్రిన్దు శుభరూపనాగుంవిణ్డు- పొన్నడిగళిల్ తొణ్డు పురివార్ గళెన్రు కణ్డు - చిన్నసామిదాసర్ తెరివిత్తానందంకొణ్డు॥ తి॥

వ॥ గర్భగృహమునందలి యుంచియున్న దీపకాంతి తలుపుసం దులద్వారా వెలుపలికిప్రసరించులాగున శిరస్సులోపల సహస్రారము నందు జ్యోతిర్మయముగానున్న శుద్ధసత్వఆత్మారామప్రకాశము సహ స్రారమునకు అధఃప్రదేశముననున్న బ్రహ్మరంధ్రమునుండి వెలుపలికి ప్రసరించుచుండును. ఈశుద్ధసత్వభాగప్రభకు ప్రజ్ఞయని చెప్పఁబడును. ప్రపంచవిషయములకునెల్ల సాక్షీభూతమైయుండు ప్రజ్ఞానమను ఆత్మా రాముని సద్గురుముఖముగ “ప్రజ్ఞానంబ్రహ్మ” యను మహావాక్య ద్వారా నెరుంగవలయును. ఇట్టి యాత్మారామస్వరూపమునెరుగక లోకులు ఆత్మయందు మిథ్యాజీవత్వము నొకదానినారోపించి బహు విధదుఃఖములననుభవించుచున్నారు. స్థిర నిర్మల నిశ్చల చిత్తవృత్తిగల వైరాగ్యసంపన్నులు దేహమునకును ఇంద్రియములకును ప్రాణమున కును అంతఃకరణములకును జీవాంధకారమునకును అవ్వల వెలుగుచు న్నఆత్మస్వరూపము సద్గురుసన్నిధిని శ్రవణమాత్రంబున దృఢముగ దెలిసికొని యానందింతురు. మధ్యమాధికారులు పైజెప్పిన నియమం బుతప్పక ప్రతిదినంబు యామధ్యయంబునభ్యసించిన షణ్మాసంబుల

కును, మందప్రజ్ఞులు సంవత్సరంబునకును; కేవలమహాత్ములు ద్వాదశవర్షంబులకు పరమసూక్ష్మ తారకయోగ సిద్ధిఁజెంది సుఖింతురు.

ద్రావిడకీర్తన-రాగం-వసంత-తాళం-రూపకం.

పల్లవి.

తోట్టమెుగ్రనుపోట్టోం - ఇదై దుష్టర్కిట్టవోట్టమాట్టోం॥ తో॥

అనుపల్లవి.

వాట్టమిల్లాదమానసకాసారత్తిల్ - వారియిరైక్కుంవగ్గైశేయ్దుతీరత్తిల్॥ తో॥

చరణములు.

1. రామనామద్రాక్షై-నడువిల్వైత్తదపేక్షై। వామదేవణ్ సర్వాణి కావలాగ-వైత్తు కొక్కత్తిచ్చుత్తి యన్నైత్తుఅవలాగ॥ తో॥

2. కృష్ణనామరసాలం - కిట్టవైత్తదనుకూలం।విష్ణురాధగురువృద్ధి పణ్ణతుయ్య - వేదవ్యాసణ్ మేల్ విచారణైశెయ్య॥ తో॥

3. నరహరినామకక్కరుంబుం-నట్టదైయెన్నాళుంవిరుంబుం। ప్రహ్లాదణ్ పేరుక్కగుత్తగై-బ్రహ్మాదిదేవ రటియత్తనివ్వగై॥ తో॥

4. నారాయణనామాశిని- నాట్టియదిలభిమాని। పారాయణం శెయ్యుం నారదయోగి - భక్తరుం చిన్నసామియుంఅన్బాగి॥ తో॥

మంగళం.

రాగం - సురటి - తాళం - చాపు.

1. మంగళంమంగళం-సద్గురుమూర్తి - మంగళంమంగళం-చిన్నయానంద-మంగళం॥ మం॥

2. నాదుబిందాయ బిందునాదాయ - బిందుబీజమునందు భేదములాయా- బిందుబీజమునందు భేదముదెలిసి-సందేహాలుడిగితె సర్వాంతానాయ॥ మం॥

౩. సత్తుతానాయ చిత్తుతానాయ - సత్తుచిత్తులోనె సమరస
మాయె - సత్తుచిత్తులోనె సమరసందెలిసితె - వత్తిలేనిజ్యోతి వెలుగు
తానాయ॥ మం॥

4. క్షరముతానాయ అక్షరముతానాయ - క్షరముఅక్షరము
లశాశ్వితమాయ - క్షరముఅక్షరములశాశ్వితమెఱిగితె - అమనస్కా
రంబాయ అంతతానాయ॥ మం॥

5. చూపుతానాయ రూపుతానాయ - చూపురూపులోనె ప్ర
కృతమాయె - చూపురూపులోనె ప్రకృతముదెలిసితె - పాపములేదా
య పావనమాయ॥ మం॥

6. మాయకుజీవాయ మాయకునీవాయ - మాయయిరువై
యైదు మంత్రములాయ - మాయయిరువైయైదు మంత్రముదెలిసితే-
మాయమాయమాయ మరియొక్కటాయ॥ మం॥

7. అంగలింగమాయ లింగమంగమాయ - అంగలింగమునం
దు అనుభోగమాయ - అంగలింగమునందు అనుభోగందెలిసితె-లింగ
ముతానాయ లీలతానాయ॥ మం॥

8. నేనునీవాయ నీవునేనాయ - నీలోమర్మములే నిజబోధ
లాయ - నీలోమర్మముల నిజబోధదెలిసితె - మానాభిమానము మరి
నిల్వదాయ॥ మం॥

9. గురువుశిష్యుడాయ శిష్యుడుగురువాయ - గురువుశిష్యు
నిసందు గురియొక్కటాయ - గురుడుదత్తాత్రేయ హరుడనినమ్మితె-
ఎఱుకలేనినిత్యం ఏమిలేదాయ॥ మంగళం-మంగళం- మంగళమూర్తి॥

ఓం శ్రీకృష్ణఃప్రీయతాం. ఓం తత్ సత్.

ద్రావిడవృత్తము.

ఎన్నడైమనదుబుంది - యిందియశరీరమెల్లాం
ఎన్నడైయఱివినాలే - యిరవిముక్ హిమమేయాక్కి
ఎన్నడైనీయుంనానుం - ఏకమైనైక్యంశెయ్య
ఎన్నడైగురువాయ్త్తోన్రిన్ - ఈశనైయిఱైంజినేనే.

అనిస్తుతించిన నచ్ఛిష్యులకు గురుండు :—

శ్రుతి॥ "బ్రహ్మణోఽవ్యక్తః అవ్యక్తాన్మహతః మహతోఽహంకారః అహంకారా త్పంచతన్మాత్రాణి పంచతన్మాత్రేభ్యోపంచమహాభూతాని పంచమహాభూతేభ్యో అఖిలంజగత్ "

అనగా అఖండసచ్చిదానంద అద్వితీయనిర్గుణపరబ్రహ్మంబునం దు అవ్యక్తముగనుండు శుద్ధసత్వశక్తి వ్యక్తమై మలిన సత్వగుణమాయయై తనయందు ప్రతిబింబించిన ఆభాసచైతన్యంబును తనకునాధారంబగుబ్రహ్మచైతన్యంబును తానుఁజేరి సగుణబ్రహ్మంబని ఈశ్వరనామంబుచే వ్యవహరింపబడునది మహత్తత్వంబనంబడును.

2. ఈశక్తి మలినస్వరూప రజోగుణ అవిద్యయనఁదగి తనయందుప్రతిబింబించినచిదాభాసుండును తనకునాధారంబగు కూటస్థుఁడనెడి బ్రహ్మచైతన్యంబును తానుఁజేరి జీవుఁడని వ్యవహరింపబడునది అహంతత్వమనంబడును.

3. ఈశక్తి తమోగుణస్వరూపిణియై జీవేశ్వరభోగంబుకొఱకు శబ్ద స్పర్శ రూప రస గంధంబులను అపంచీకృత సూక్ష్మపంచమహాభూతంబులై పంచతన్మాత్రలని వ్యవహరింపబడును. ఇవియే సప్తావరణములు. గనుకనే యీరహస్యార్థమును సూచింపుకొఱకు శ్రీరంగమున శ్రీరంగనాథునిసన్నిధికి సప్తప్రాకారము లేర్పడియున్నవి.

పద్యము॥ తనరజోగుణముచేతనరంగనేదేవి - కల్పించునఖిల లోకములనెల్లఁగా । తనసత్వగుణముచేనొనరంగనేకొమ్మ - పోషించునీసర్వభూతములను । తనతమోగుణముచేతగనేవధూమణి - జగముల నెల్లసంక్షయముజేయు । తాశుద్ధసత్వప్రధానమైయేరామ-రామాంకమున నజస్రముఁవసించు॥ నట్టిభువనైకమాత దయాసమేత । సద్గుణవ్రాతనిర్మల స్వాంతపూత । భక్తజనమానసోద్యాన పారిజాత । సీతకరుణించి నన్నురక్షించుగాత ॥

భావము॥ శుద్ధబ్రహ్మంబునందు పైజెప్పిన అభిన్నముగనుండు శక్తివ్యక్తమై పురుషసన్నిధానమున స్త్రీలకు సుఖము జనించులాగున బ్రహ్మసన్నిధానమున తానే మూలప్రకృతిస్వరూపిణియై వికృతమైన సత్వరజస్తమములతోఁగూడియుండును. ఆ మూలప్రకృతి సత్వగుణము నకు మాయయని సర్వజ్ఞయుపాధియనియుఁ జెప్పఁబడును. ఈ మాయ యందు నిర్మలజలప్రతిబింబమువలె బ్రహ్మము బింబించినందుకు ఈశ్వ రుఁడను నామముకలిగెను. ఈమాయయే ఈశ్వరునకు కారణశరీరము. ఈ మాయయొక్క సత్వగుణమునందు ప్రతిబింబమైన ఈశ్వరుడు జగ త్తును రక్షించుటచేత విష్ణువనియు, రాజసమునందు ప్రతిబింబమైన ఈశ్వరుఁడు జగత్తును సృష్టించుటచేత బ్రహ్మయనియు, తామసమునం దు ప్రతిబింబమైన ఈశ్వరుఁడు జగమును లయముజేయుటచేత రుద్రుఁ డనియు నామములుకలిగెను.

పైజెప్పిన మూలప్రకృతియొక్క రజోగుణమునకు అవిద్యయని యు కించిజ్ఞ ఉపాధియనియుఁ జెప్పబడును. ఈ అవిద్యయందు మలిన జల ప్రతిబింబమువలె బ్రహ్మముబింబించినందుకు జీవుఁడను నామము, కలిగెను. ఈ అవిద్యయే జీవునికి కారణశరీరముగును. ఈ అవిద్య యొక్క సత్వగుణమందు ప్రతిబింబమైనజీవులు తత్వజ్ఞాననిష్ఠులు రాజ సమందు ప్రతిబింబమైనజీవులు కర్మనిష్ఠులు తామసమందు ప్రతిబింబ మైనజీవులు పశుపాత్రియులు.

మూలప్రకృతియొక్క తమోగుణము ఆవరణవిక్షేపమను రెండు శక్తులుగనుండును. అందు ఆవరణశక్తి ఈశ్వరునితత్వజ్ఞానినివివా, తక్కి నజీవులయొక్క తెలివినిమరిపించి దేహత్రయముల నేనని అభిమానింప జేయును.

ద్రావిడకీర్తన. రాగం-ఆఠభి-తాళం-ఆది.

పల్లవి.

మాయావ్యాపారం-ఆనదపారం

వాక్కుక్కుం మనదుక్కుం ఎట్టావిస్తారం॥ మా॥

అనుపల్లవి.

ఓయామల్ జడమాం ఉడలైక్కణ్డు మోహ-ప్పేయాలలైయచ్చె
య్యుం ప్రభలమాగియ లోక॥ మాయా॥

చరణములు.

1. ఎచ్చిలిలైయెక్కణ్డిడై న్దిడైన్దునడక్కుం- ఇవనుడయంవరైయి
ల్ ఇదఴియున్దుకిడక్కుం- కుచ్చిదవఴిపోగక్కూడాదెన్రుమడక్కుం-
గురువొఴియైక్కడక్కుం కుటుంబిల్ తానేయడక్కుం॥ మా॥

2. మూత్తిర తైవఴియిల్ మోచనం శెయ్ద దెన్ద - మూఢజన
మోవెన్రు ముఖంకడుత్తిడుం అన్ద-శాత్తిరిగళుం అన్దమూత్తిరమధువన్ద-
సందాంభగతైక్కణ్డు సంతోషిక్కచ్చెయ్యుమిన్ద॥ మా॥

3. అనిత్తియకాయమెన్రఱిన్దుంకఱైయిల్లాద - ఆశైయడైన్దలైన్దు
అరుపథైయుంశోల్లాద-పునిదనాం పరమపురుషనిడం శెల్లాద-పున్నైయె
యళిత్తిడుం తన్నైయెత్తపొల్లాద॥ మా।

4. అసత్తిదు సత్తిదెన్రఱియామల్ వర్వర - అవసైకొణ్డుపెరి
యోరడిపణియామల్ పర-వసత్తిలిరున్దు జీవనంశెయ్యుంనిరంతర-వసుత్తి
త్తిలెవరైయుం ఇరుత్తుంసర్వేశ్వర॥ మా॥

5. యోగత్తినిలఱివై ననాగనాట్టుగిన్ర - యోచనైవిట్టుక్కర్మ
వాసనై క్కూట్టుగిన్ర-భోగత్తిలిచ్చై ఛకొణ్డు పురుషన్ ఆట్టుగిన్ర- పొయ్యా
మిన్దజగత్తై మెయ్యాగక్కాట్టుగిన్ర॥ మాయా॥

6. ఆన్మాకేవలనాగయాల్ ఉళ్ వెళిక్కుం- అతీతనెన్రుశైత్తా
లప్పోదేతళిక్కుం-ఊన్మాణావుడలై యున్నాదెన్రుంకళిక్కుం- ఉషా
యమదైమఱై త్తపాయత్తైయళిక్కుం॥ మాయా॥

7. తన్నఱివైవిళక్కుం సద్గురువొఴితడుక్కుం-సామాన్యజనం
గళై చ్చారామలేవిడుక్కుం - చిన్నసామియైయెప్పోలే శ్రీరామనైయడు
క్కుం-తిఱమైయిల్లాదవర్క్కు త్తీమైగళైక్కొడుక్కుం॥ మాయా॥

పద్యము॥ నేననినతనువునకునభిమాన। మునకునర్థమగుప్రమా దమువలనన్ । గానవి రెండనర్థములౌ। నేనననేను కేవలాత్ముడనఘ॥

వ ॥ కేవలాత్ముడనిదెలియని దురభిమానమే అహంకారగ్రంథి యనియు సంసారబంధమనియుఁ జెప్పఁబడును.

పూర్వోక్త విక్షేపశక్తియందు శబ్దతన్మాత్రయగుఆకాశమును, ఆకాశమునందు స్పర్శతన్మాత్రయగువాయువును, వాయువునందు రూప తన్మాత్రయగుఅగ్నియును, అగ్నియందు రసతన్మాత్రయగుజలమును, జలమునందు గంధతన్మాత్రయగుపృథివియునుపుట్టెను. ఇవియే అపంచీ కృతసూక్ష్మభూతములు వీటివల్లనే సూక్ష్మదేహముఁగలిగెను.

ద్రావిడకీర్తన. రాగం-యదుకులకాంభోది-తాళం-ఆది.

1. నిలత్తైప్పారుళెన్ఱియుం నిలమదైయఱియాదు - నిశ్చయమిన్ద నిలంజడమే-జలత్తైప్పారుళెన్ఱియుం జలమదైయఱియాదు - సత్తియమిన్ద జలంజడమే॥ ని॥

2. తేయువైప్పారుళెన్ఱియుం తేయువదైయఱియాదు - తిణ్ణమిన్ద త్తేయువుంజడమే - వాయువైప్పారుళెన్ఱియుం వాయువదైయఱియాదు- వణ్ణముఙ్గొణ్డవాయువుంజడమే॥ ని॥

3. ఆకాశమదైయఱియాద దిదైయఱియుం - ఆగైయాలాకా శముంజడమే-ఏకాకారమాయ్ నిష్ప్రపంచమా - యిరుప్పదు వేయెన క్కిరుప్పిడమే॥ ని॥

4. సకలంగళైయుంపొరుళెన్ఱియుం అన్దపొర్పుళై-సకలముంఅఱి యాదతత్తువమే- ఇహపరంగళ్ ముధలిరణ్డుంగళైయగట్రి-యిరుప్పదువే నల్లమహత్తువమే॥ ని॥

5. ఇన్నదుతన్నిలై యెన్ఱఱిన్దిరుప్పవర్ - ఇనియొరు దేహముం ఎడుక్కారే-చిన్నసామిమత మఱియాదవరైప్పోల్ - దేహాభిమానంగళై యడుక్కారే॥ ని॥

వచనము॥ పైజెప్పిన ప్రకృతియొక్క స్వరూపవ్యాపారంబులఁ దెలిసికొనుట నత్యావశ్యకంబులగుటవలన అవియిచట సంక్షేపముగఁ జెప్పుచున్నారు.

శ్లో॥ చతుర్వింశతితత్త్వాని కేచిదిచ్ఛంతివాదినః।
కేచిత్ షట్త్రింశతత్త్వాని కేచిత్ షణ్ణవతీనిచ॥

అనగా బ్రహ్మవాదులలోకొందరు యిరువదినాలుగు తత్త్వంబులనున్ను, మరికొందరు ముప్పదియారుతత్త్వంబులనున్ను, మరికొందరు తొంబదియారు తత్త్వంబులనున్ను, యిచ్ఛయించుచున్నారు. అందు, శ్రోత్రము త్వక్కు చక్షువు జిహ్వ ఘ్రాణంబులను అయిదు జ్ఞానేంద్రియంబులును, వాక్ పాణి పాదపాయున్ను ఉపస్థలనెడి అయిదు కర్మేంద్రియములును, ప్రాణ అపాన వ్యాన ఉదాన సమానంబులను అయిదువాయువులును, శబ్ద స్పర్శ రూప రస గంధంబులను పంచతన్మాత్రలును, మనస్సు బుద్ధి చిత్తము అహంకారము అను అంతఃకరణచతుష్టయంబున్నుఁజేరి చతుర్వింశతి తత్త్వములగును.

వచనము ॥ 1. పూర్వోక్తత్రిగుణాత్మకంబులగు సూక్ష్మభూతంబులయందుఆకాశముయొక్క సాత్వికాంశంబువలన శ్రోత్రేంద్రియంబును, వాయువుయొక్క సాత్వికాంశంబువలన త్వగింద్రియంబును, తేజస్సుయొక్క సాత్వికాంశంబువలన చక్షురింద్రియంబును, జలంబుయొక్క సాత్వికాంశంబువలన జిహ్వేంద్రియంబును, భూమియొక్క సాత్వికాంశంబువలన ఘ్రాణేంద్రియంబును పుట్టెను. ఈ పంచభూతంబులయొక్క సాత్వికాంశ సమష్టివలన అంతఃకరణంబుబుట్టి అది వృత్తిభేదంబులచేత మనోబుద్ధి చిత్త అహంకారంబులాయెను.

2. ఆకాశముయొక్క రజోంశంబువలన వాగింద్రియంబును, వాయువుయొక్క రజోంశంబువలన పాణేంద్రియంబును, తేజస్సుయొక్క రజోంశంబువలన పాదేంద్రియంబును, జలంబుయొక్క రజోంశంబువలనపాయురింద్రియంబును, పృథ్వియొక్క రజోంశంబువలన ఉపస్థేంద్రి

యంబునుకలిగెను. ఈ పంచభూతములయొక్క రజోంశసమష్టివలన ప్రాణవాయువుపుట్టి అది వ్యాపారభేదంబులవలన ప్రాణ అపాన వ్యాన ఉదాన సమానంబులని పంచవిధంబులాయెను. ఇవియన్నియుఁగూడి లింగదేహము లేక సూక్ష్మదేహంబనంబడును.

శ్లో॥ భూతానిచకవర్గేణ చవర్గే ణేంద్రియానిచ।
టవర్గేణతవర్గేణ ఘ్రాణిగంధాదయస్తథా॥
మనఃపకారశ్చైవో క్తం ఫకారేణత్వహంకృతిః।
బకారేణభకారేణ మహాప్రకృతిరుచ్యతే॥
ఆత్మాతుసమకారేణ పంచవింశత్ప్రికీర్తితః॥

అనునట్లు ఇచ్ఛాప్రయత్నములేని సూర్యునియందు తనకిరణములచే మేఘముగలిగి అమ్మేఘమువలన వర్షోత్పత్తియై అవ్వర్షజలమందు ప్రతిబింబసూర్యుఁడుకలిగినట్లుబ్రహ్మమందు జీవేశ్వరాదిప్రపంచముద్భవించెను. గనుక,

శ్రుతి॥ పంచవింశదాత్మాభవతి। పంచవింశోయంపురుషః॥

అనగా మకారవాచ్యుఁడైన పంచవింశకుఁడు పురుషుఁడనంబడును చతుర్వింశతితత్వములు ప్రకృతియగును.

ఈ ఆత్మ అనాత్మవిచారముచే బ్రహ్మజ్ఞానంబుదయించును.

ఈ చతుర్వింశతితత్వంబులతోటి పంచీకృతమహాభూతంబులగు పృథ్వీ ఆపః తేజః వాయుః ఆకాశంబను స్థూలపంచమహాభూతంబులును,స్థూలసూక్ష్మకారణములను త్రిశరీరంబులును,జాగ్రత్స్వప్నసుషుప్తులను అవస్థాత్రయంబును, వీనికెల్లకారణంబగు అవిద్యయుఁజేరి,

శ్లో॥ ఆహత్యతత్వజాతానాం షట్త్రింశత్ మునయోవిదుః॥

అనగా మునులు ముప్పదియారుతత్వంబులగునని జెప్పిరి.

పద్యము॥ ధరణిలోపలనారారు తత్వములకు। నవ్వలైయున్న తత్వంబు నెవ్వఁడెరుఁగు। శివుఁడుగురురూపమునవచ్చిఁ జెప్పకున్న। నవ్యతరభోగిశ్రీసదానందయోగి॥

ఈ ముప్పదియారు తత్వంబులతోఁటి అస్తి జాయతే వర్ధతే పరిణమితే అపక్షీయతే వినశ్యతే అను షడ్భావవికారంబును, అశనా చ పిపాసాచ శోక మోహ జరా మృతియను షడూర్ములును, చర్మము రక్తము మాంసము మేదస్సు అస్థి మజ్జాయషట్కోశంబులును, కామ క్రోధ లోభ మోహ మద మాత్సర్యంబులనెడు అరిషడ్వర్గంబును, విశ్వ తైజస ప్రాజ్ఞులను జీవత్రయంబును, సాత్విక రాజస తామసంబులను గుణత్రయంబును, ప్రారబ్ధము ఆగామి సంచితంబులను కర్మత్రయంబును, వచనము ఆదానము గమనము విసర్జనము ఆనందంబులను కర్మేంద్రియవ్యాపారంబును, సంకల్పించుట నిశ్చయించుట ధారణముఁజేయుట అభిమానించుట అను అంతఃకరణవ్యాపారంబును, ముదిత కరుణ మైత్రి ఉపేక్షలను సద్గుణ చతుష్టయంబును, దిక్కు వాయువు సూర్యుఁడు వరుణుఁడు అశ్వినీదేవతలను జ్ఞానేంద్రియ అధిదేవతలును, అగ్ని ఇంద్రుడు ఉపేంద్రుఁడు మృత్యువు చతుర్ముఖుఁడు అను కర్మేంద్రియ అధిదేవతలును, చంద్రుఁడు బృహస్పతి క్షేత్రజ్ఞుఁడు రుద్రుఁడను అంతఃకరణ అధిదేవతలునుజేరి 96 తత్వంబులగునని ఆర్యులు పలుకుదురు.

శ్లో॥ యేషణ్ణవతితత్వజ్ఞా యత్రకుత్రాశ్రమేరతాః ।
జటీముండీ శిఖీవాపి ముచ్యతే నాత్రసంశయః ॥

అనగా, ఎవరు పూర్వోక్తంబులగు 96 తత్వంబులఁదెలియుచున్నారోవారు యెచ్చటనైన యేయాశ్రమంబునందాసక్తులైనను మునిమైనను సన్యాసిమైనను గృహస్థుఁడైనను నిస్సందేహముగ సంసారబంధమునుండి విడువఁబడుచున్నారు. ఇట్టి బంధవిముక్తియే తత్వజ్ఞానఫలంబుగాన తత్వవివేకులై,

శ్లో॥ ఏవంజితేంద్రియోభూత్వా సర్వత్రమమతామతిం ।
విహాయ సాక్షిచైతన్యే మయికుర్యాదహంమతిం ॥

అనగా జితేంద్రియులై సర్వవిషయంబులయందును నాదియను బుద్ధినివిడిచి సాక్షియగు తన నిజస్వరూపమందే నేననుబుద్ధినియుంచి,

ద్రావిడకీర్తన. రాగం-షరజు-తాళం-ఆది.

పల్లవి.

సాక్షిభూతపారుశైయదైన్న-మాక్షిపెట్రినే॥ సా॥

అనుపల్లవి.

తాక్షియొళిన్దపేక్షిత్తవసై-తీక్షిత్తుమతి సూక్షియూలె॥ సా॥

చరణములు.

1. కాక్షియినాల్ ఈక్షిప్పదొన్రుం-ఆక్షియన్రెన్రుపేక్షిత్తేక॥సా॥

2. వాక్షిమనదై మీక్షిశెయ్దు - మోక్షియెన్నె క్కటాక్షియెన్రు॥ సా॥

3. ఆమిదెన్బదుంపోమిదెన్బదుం-నామిదైచ్చిన్నసామిమఱన్దు॥సా॥

వచనము॥ అనునట్లు కృతార్థులై సుఖింపవలయునని, మరల

శ్రుతి॥ స్థూలసూక్ష్మకారణశరీరేభ్యోవ్యతిరిక్తః పంచకోశాతీతః అవస్థాత్రయస్సాక్షిః చతుర్వింశతితత్వాధారః మాయయాప్రతీయమానాభ్యాం జీవేశ్వరాభ్యాంభిన్నః సచ్చిదానందరూపస్సర్వయస్తిష్ఠతి సఆత్మా ॥

అని ఉపదేశించుచున్నందున, పుష్పచందన స్త్రీ వస్త్రస్వర్ణాదులయందు పామరుండెట్లుప్రీతియుంచునోయటువలెను, వాదులనుగెలుచుటకిచ్ఛయించుపురుషుండు కావ్యనాటక తర్కవ్యాకరణాదులనెట్లు నభ్యసించునో యటువలెను, స్వర్గాదికామియగు వైదికుండు జపయజ్ఞఉపాసనాదులను శ్రద్ధాభక్తిపూర్వకముగా నెట్లుజేయునో యటువలెను, అణిమాద్యష్టైశ్వర్యలాభేచ్ఛంగలయోగి మహా ఆయాసముచేత చిత్తైకాగ్రంబు నెట్లుసంపాదించునో యటువలెను, ముముక్షువును పరమాత్మయైన తనను దేహాదులవలన విభజించిదెలియుటకిచ్ఛయించవలయును. ఎట్లనగా మాతాపిత్రుల శుక్ల శోణిత సూతకములవలన

జన్యంబై చర్మము రక్తము మాంసము మేదస్సు అస్థులు సాడియుం గూడి కరచరణాద్యవయవాకారమై స్తంభమువలెదోచునట్టి దేహము స్థూలదేహమనియు, జ్ఞానేంద్రియపంచక కర్మేంద్రియపంచక ప్రాణాది వాయుపంచక అంతఃకరణచతుష్టయంబులంగూడినది సూక్ష్మశరీరమని యు, ఈరెంటికికారణమైన అజ్ఞానాంధకారఅవిద్యయే కారణదేహమని యుఁదెలియవలయును. ఈత్రివిధదేహములు జడములగుటచేత అనాత్మయనఁబడును. ఈ మూఁడింటి నెరుంగుచుండు ప్రజ్ఞానమే ఆత్మయనంబడును. మరియు నీస్థూలదేహంబు అన్నమయకోశంబనియు, కర్మేంద్రియంబులును పంచవాయువులునుఁజేరినది ప్రాణమయకోశంబనియు, జ్ఞానేంద్రియంబులైదును మనస్సునుఁజేరినది మనోమయకోశంబనియు, తిరుగా జ్ఞానేంద్రియంబులైదును బుద్ధినిఁజేరినది విజ్ఞానమయకోశంబనియు, అవిద్యయైనకారణదేహము ఆనందమయకోశంబనియుఁ జెప్పంబడును. అనగా అన్నమయకోశము స్థూలదేహము, ప్రాణమయ మనోమయ విజ్ఞానమయకోశములు సూక్ష్మశరీరము, ఆనందమయకోశము కారణ శరీరము.

పద్యము॥ ప్రకృతియొక్కటిపాదుఫలములుసుఖదుఃఖ - ములు రెండుగుణములుమూఁడువేళ్ళు । తగురసంబులునాల్గు ధర్మార్థముఖ రంబు-లెటిగెడివిధములైదింద్రియంబు । లారుస్వభావంబులాశోకమోహాదు-లూర్ములుధాతువులొక్కయేడు। పైపొరలెనిమిదిప్రంగలుభూతం బు-లైదుబుద్ధియుమనోహంకృతులును॥ రంధ్రములుతొమ్మిదియుఁగోటరములుప్రాణపత్రదశకంబుజీవేశపక్షియుగము । గలుగుసంసారవృక్షం బుగలుగజేయఁ । గావనడగింపరాజ ఒక్కరుఁడవీవ॥

వ॥ అనునట్లు ప్రకృతియొక్కసర్వవ్యాపారములు జరుగుచుండియు నసంగుడునై వీటికెల్ల రాజునైవెలుంగు ఆత్మారామునిఁగనుగొను అపరోక్షజ్ఞానమొసగినసద్గురుని, శిష్యుండు

శ్లో॥ మాయావిద్యావిదూరాయ మహాచార్యస్వరూపిణే।
శంకరాచార్యదేవాయ తస్మై శ్రీజ్ఞానాత్మనే నమః॥

ద్రావిడవిరుత్తము.

శాత్తిరంకట్టుప్పిదట్టి తత్తైయుణాతాడవరోడే
గాత్తిర మేవడివాగి కక్కిన్దువిడక్కడవోనై
స్తోత్తిరంగిప్పువేదం పన్నుంపరమపదత్తై
మాత్తిరైయిల్ వళంగుం వళ్ళలైనీవరకూవాయ్.

2. మేలైఅమరర్కుంమేలాం విణ్ణవన్ మణ్ణిలిన్దు
మాలైయుంకాలైయుమిల్లా వగైయెన్ తలమిశైవైత్తు
క్కాలైఅరుణాట్కడన్ద కణ్ణుడైయానైయెన్ కణ్ణై
శోలైయిల్ వాళ్ఙకోయిలే స్వరూపనైనీవరకూవాయ్.,

అని యిట్లు ప్రార్థించుచు,

ద్రావిడవిరుత్తం.

ఇన్నముదుకనిపాగుకట్కంమశీనితే నెనరుచిత్తిడవలియవ
న్దిబంకొడుత్తనినై యెన్నైరంనిన్నన్బర్ ఇడైయఱాదురిగినాడే
ఉన్నియకరుత్తవిప్పురైకుళఱియుడలెంగుంఓయ్న్దయర్న్దవశమాగి
యుణర్ వఱియపేఱిన్బఅనుభూతియుణర్వైతే యుణార్వార్ గళుళ్ళపడికాణ్
కన్నిగైయొరుత్తిశిట్రిన్బంవేంబెన్నినుం కైక్కొళ్ళ పక్కవత్తిల్
కణవనరుళ్ పెఱిన్ మునేశొన్నవాఱెన్నెనక్కరుదినగైయావళదుపోల్
శొన్నబడికేట్కుమిప్పైదెక్కునిన్ కరుణైతోట్రిల్ సుఖారంభమాం
శుద్ధనిర్గుణమానసరదైవమే పరంజోతియే సుఖవారియే.

ద్రావిడకీర్తన. రాగం-కమాస్-తాళం-ఆది.

పల్లవి.

కాణామల్ అరైక్కణం పలయుగమాగుదే-కలంగిమనంనోగుదే॥ కా॥

అనుపల్లవి.

శేణాళమువనయాన్ శివనుంభావనై
శెయ్యుం తేజోమయనై దేవాదిదేవనై॥ కా॥

చరణములు.

1. అమలకులత్తిల్ పిఱన్దవళాఖివళ్ నమక్కానవశైన్ఱె-యూడై
యాభరణంగళధికమాయళిత్తదు మల్లామల్ దయైయెపణ్ణి- కమలకరత్తినా
లెడుకత్తినిల్ తాలియై-కట్టివలదుకై పిడిత్తవనమాలియై॥ కా॥

2. పరపురుషరైసొప్పనత్తిలుంనినైయాద పతివ్రతైయామెన్నై-
పంచబాణన్ ఐంకణైయాలెయ్వదై ప్పార్తడియాళ్ మునై-సరసమాగ
వన్దుతన్ వాదపద్మనై-శాట్రివుంవారాదసదానందమయనై॥ కా॥

3. మెయ్యాగత్తిరణ్డవళ్ నుకైతట్టివైత్త మిన్నిడైయనుభోగం -
వేడిక్కైయాయిరుక్కాదెనిలెనక్కున్ద విరహామేదునిషేకం- శెయ్యామ
లిరుక్కున్ఱ దివ్యగుణాళనై-చ్చిన్నసామియెనుం తెరివైమణాళనై॥ కా॥

ఇట్లార్తిజెందియుండగా, గురుండు

పద్యము॥ నీవుపృథివిగావునీరగ్నియునుగావు। మిన్నుగావునీవు
వీనికెల్లఁ। జెప్పిచూపరాని చిద్రూపమైనట్టి। సాక్షిగాగఁదెలియుమయ్య
నిన్ను॥

2. నీవిద్విజాదివర్ణముగావింద్రియగోచరుడవుగావు నిజముగను।
భావింపనిరాకారుఁడవి। విశ్వంబునకుసాక్షి వికసుఖవగుమీ.

అనగా పంచభూతమయ ప్రపంచమందు స్థూలదేహముచేత
సకలక్రియలుజేయునది జాగ్రదవస్థ; సూక్ష్మ దేహముతోగూడి జాగ్రత
యందు కన్నదివిన్నదికోరినది సంకల్పమాత్రమున ప్రత్యక్ష్యముగనిద్ర
యందనుభవించునట్లుండునది స్వప్నావస్థ; ఈప్రపంచంబేమియుఁదోచక
శూన్యమై నిద్రయం దానందముగమునిగియుండునది సుషుప్త్యవస్థ.

శ్లో॥ డోలాయమానంగోవిందం మంచస్థంమధుసూధనం।
రథస్థంకేశవందృష్ట్వా పునర్జన్మనవిద్యతే॥

అనగా స్వప్నమనుఉయ్యాలలో నూగించుకొనుచున్నవాఁడును
సుషుప్తియను మంచమందు పరుండున్నవాఁడును అంతటను తిరుగుట

కుపయోగమైనజాగ్రతయను రథమువిూదకూర్చున్నవాఁడునైన ప్రత్య గాత్మ దేహాదులకంటెనన్యుఁడు పరమార్థస్వరూపుఁడని తెలిసిన పునర్జన్మ దుఃఖముకలుగదని, గురుండుపురల

పద్యము॥ సాకారమసత్యంబు నిరాకారము॥ సత్యమిదేనిశ్చయము నిశ్చయముగ । నీకీతత్త్వము దెలిసిన నైకొనవు । పునర్భవాదిఘనదుఃఖములన్॥

2. ఏమిజెప్పుమనీ మేను ఈజగంబు । లేదునిశ్చయముగనొకటె మైన॥ శుద్ధచిన్మాత్రమగు నాత్మను వ్వోనేను॥ గాన నేకల్పనయునాకుగలుగ దెపుడు ॥

అనగా పైజెప్పినమూడవస్థలు విక్షేప ఆవరణశక్తులవలన గలిగెను. విక్షేపశక్తివలన పంచభూతములుగలిగి వాటిమేళనంబే స్థూల సూక్ష్మదేహములై వీటియవస్థలే జాగ్రత్స్వప్నములాయెను; ఈరెంటినిఆవరించుకొని ప్రపంచంబంతయు మరిపించుచునుండునదే ఆవరణ శక్తియగు జీవునికి కారణదేహమైన సుషుప్త్యవస్థ. ఈమూడు దేహము లొకటినొకటి నెఱుంగవు. గాన అనృత జడ దుఃఖస్వరూప మాయామయ మనదగును. ఈ దేహాదులకువిలక్షణుఁడై వీటివ్యాపారముల నెల్ల నెఱుంగుచుండునతండే సత్యజ్ఞానానంద ఆత్మారాముఁడు.

ద్రావిడవృత్తము.

పూనిలాయఐన్దుమాయ్ పునట్కుళ్ నిన్ర నాన్గుమాయ్
తీనిలాయమూన్రుమాయ్ చ్చిరన్దకాలిరణ్డుమాయ్
విూనిలాయదొన్రుమాగి వేఱువేఱుతన్మైయాయ్
నీనిలాయవణ్ణనిన్నై యార్ నినైక్కవల్లరే.

ద్రావిడకీర్తన. రాగం-భూపాళం-తాళం-అట.

1. బలరామా రవికులరామా భుజబలరామా కోశలరామా చతురరామా మనోహరరామా సౌందరరామా ఆయిరనామా॥ రామ॥

2. పల్లాయిరముయిరుగళ్ పుగుంద వైకుంఠం పరమపదం తరువాయోకో - కళ్ళనుమాయన్ నిన్నువిళక్కు ఒప్పిడిక్కురా యున్ కపటం ఆరఱివార్ కర్తావే॥ రామరామా॥

3. ముక్కాడిట్టప్పిళ్ళై మున్నిలప్పిళ్ళైయల్లాల్ ముపల్ కట్టిన పిళ్ళైయాయఱియాదే-ఇక్కాఱియం పోల్ నైరియమున్నదిర్ కాట్టి యిన్నైప్పు నైక్కాణ్బదెప్పోదే॥ రామరామా॥

4. నీదియాం నాళూరు పేరుక్కుళ్ ఒరువనై నీక్కియరుళుం విన్దైప్పాణ్డాయే-ఆదిమూలమెన్న నాదత్తిల్ పదం వైక్క ఆనైక్కు మున్నే వన్దాణ్డాయే॥ రామరామా॥

5. కాయిల్ట్రిప్పామ్బున్నైక్కలక్కుం వణ్ణం ఒరు కరుక్కలుణ్డాగియ వైగై లే-మయక్కత్తిలే నాజ్గళ్ మయక్కుం వణ్ణమిన్న మయక్కం కాట్టలామో నెడుమాలే॥ రామరామా॥

6. జాలంతణ్ణీరసల్ వళివెళియివట్టైన్దు-నాలుమూన్నిరణ్డొన్నాం అధికారా-కోలమానిడం కాట్టి ఆళుక్కుళ్ళే యాళాయ్-కుళుకుళుక్కి-అదెన్న రఘువీరా॥ రామరామా॥

7. మాయైత్తన్నైప్పడైప్పాయ్ మాయైయుం తుడైప్పాయున్ వల్లమైయఱియాదల్లో భూమి-మాయైక్కుళ్ తిరుమ్బవుం మయక్కం కాట్టినాలున్ మహిమైమైయఱివదెప్పడి స్వామి॥ రామరామా॥

8. నీయుం సీతైయుం పెట్రితాయుం తన్దైయుమెన్నే-నినైక్కుం ఓం నాజ్గళ్ సదాకాలం - తాయివళ్ మహిమైమై భువిక్కు కాట్టవేణ్డి స్వామినీ శెయ్దాయో ఇక్కోలం॥ రామరామా॥

9. కనవినాలెన్న వ్యయిరుం ఉయిరుక్కుళ్ళకరుత్తుం నీ తెరివాయో పెరియోనే-జనకనోరుత్తుమాత్రం తెరియాదుపోలిన్ద్రి జాలం శెయ్వాయో నీదానే॥ రామరామా॥

10. అగ్గినిమైయుంశుడుం అగ్గినిసీతై యెన్రగ్గినియజీన్దపో యివశ్ సూక్షి-ఇక్కో-లంరావణన్ తీణ్ణామల్ నిలత్తోడే యెమత్తానే యిదైవిడయే సాక్షి॥ రామరామా॥

11. తీమైయుంపిశాచ్చశోన్న వామైయుంవడవైచ్చేన్ తీమైయుంశుడుం ఇవళ్ ప్రతాపం - వాయ్పులిత్తదో మాజ్గాయ్ పులిత్తదో వెన్రుమన త్తిలెణ్ణినాలుం వెగుపాపం॥ రామరామా॥

12. ఎళ్లుక్కుళ్లెణ్ణైపోలిరుక్కిఅనీసీతై యిడత్తి లిరుక్కలైయో భర్తావే-ఉళ్ళుక్కరుత్తైవళ్లలజియుమెన్రవార్తై యునైయల్లవో శొల్లాయ్ కర్తావే॥ రామరామా॥

13. ఎదిరటక్కరైకొణాోయ్ పదియిలెజ్జళైవైత్తాయిన్ద దయవునక్కేజైపోచ్చో- బిభిషైవల్లిమైయిజ్గేశోధిత్తా యెజ్జళైవిరున్దిట్టు ప్రాణమనదాచ్చో॥ రామరామా॥

14. ఇద్దక్కాగియపోనైల పుటత్తిల్ వైత్తెడుప్పార్గళ్ ఇవళుక్కణ్ణోశొల్లాయ్వ్యత్యాసం - అక్కిల్లా త్తజ్గత్తై ప్పుటత్తిల్ వైత్తెడుత్తాయె అయ్యాఉనక్కుమున్దోమతిమోసం॥ రామరామా॥

అని శ్రీరాముని చతుర్ముఖుండు వినుతించినలాగున ఆత్మారాముని సదాస్తుతింపుడని, గురుండుమరల

పైజెప్పిన చతుర్వింశతితత్వములకు ఆత్మయేయాధారము. అనాత్మయగు తత్వసమూహము అనృత జడ దుఃఖ స్వరూపమైనది;ఆత్మసత్తు చిత్తు ఆనందస్వరూపుండు; ఎట్లనిన

నేత్రములందుండి జాగ్రత్ప్రపంచము నెరింగినఆత్మయే సూక్ష్మదేహమున కంఠమునందుండి స్వప్నప్రపంచమును నెరుంగునపుడు స్థూలదేహమును తదవస్థయు స్వప్నమందు లేకపోయెను గనుక స్థూలదేహముఅనృతము; సూక్ష్మదేహమందుండి స్వప్నావస్థ నెరుంగుఆత్మ కారణదేహముతోగూడి హృదయమందునిలిచి సుషుప్త్యవస్థయైన శూన్యము నెరుంగునపుడు సూక్ష్మదేహమును తదవస్థయు సుషుప్తియందు లేక

పోయెను గనుక సూక్ష్మదేహము అనృతము; సుషుప్తి యవస్థయైన కారణదేహమును తదవస్థయు సమాధియందు లేకపోయెను గనుక కారణదేహము అనృతము; ఈ దేహాదులొకప్పుడుండి యొకప్పుడు లేకపోయినా ఆత్మ ఎల్లప్పుడుండుటచేతే ఆత్మ సద్రూపుండు. మరియు దేహత్రయములు ఘటాదులవలె జ్ఞానములేక జడములైయుండును; ఆత్మ ఈజడమయిన దేహాదులను జ్ఞానముగా ప్రవర్తింపఁజేయుచు ఈ దేహాదులకార్యములైన జాగ్రత్స్వప్నసుషుప్తులందుండి తద్వ్యాపారముల నెరుంగుచుండుటచేత ఆత్మచిద్రూపుండు; మరియు దేహము హేయమై రోగములుగలదియై చింతకుమూలమై జరామరణాద్యవస్థలుఁగలదియైయుండుటచేత ఈదేహము దుఃఖమయమనఁబడును; ఆత్మయో జననమరణాదులులేనిదియు సుషుప్తి సుఖమునకుమించినసుఖమైనదియు ఇతరసుఖముల నపేక్షింపకుండునదియునగునుగాన ఆత్మ ఆనందస్వరూపుండు. గనుక

ద్రావిడవృత్తము.

అసత్తిలెమ్మట్టుండమ్మట్టుం పరాముఖమాగినాయమ్మట్టుం
నిజత్తిలుళ్ విప్పార్వాయా యిప్పడినిరంతరప్పక్కత్తాల్
వసత్తిలుఱ మనసిన్ను చిన్మాత్తిరవడివమాగిల్మైన్దా
కళత్తదేహత్తిలిరుక్కినుం ఆనందక్కడల్ వడివాహాయే.

శ్లో॥ దేహాత్మజ్ఞానవత్ జ్ఞానం దేహాత్మజ్ఞానబాధకం।
ఆత్మన్యేవభవేద్యస్య సనేచ్ఛన్నపిముచ్యతే॥

అనగా స్థూలసూక్ష్మకారణశరీరంబే నేనను ప్రపంచజ్ఞానంబుదృఢముగ సామాన్యులకెట్లున్నదో అటువలె నిట్టిదేహామే ఆత్మయనెడి ప్రపంచజ్ఞానంబునకు బాధకంబగు నేనుబ్రహ్మంబనెడి బ్రహ్మజ్ఞానంబు ఏమహానీయులకు ప్రత్యగాత్మయగు తమయందేగలుగుచున్నదో వారు మోక్షంబపేక్షింపకపోయినను మోక్షంబుపొందుచున్నారు. అయితే జ్ఞానియు యితరులవలె దేహవంతుడై కర్మంబులం జేయుచున్నందున

కర్మబద్ధుఁడగునేగాని ముక్తుఁడుగాడనిశంకింప, కర్మంబు అజ్ఞానజన్య కార్యంబు; కారణంబగు అజ్ఞానంబు జ్ఞానాగ్నిచేకాలిసందున, కార్యం బగుకర్మంబుచే బద్ధుఁడుగాడని భగవంతుడే ఆనతిచ్చియున్నారు.

ఎందువల్లననగ,

శ్లో॥ సత్యజ్ఞానానందపూర్ణ లక్షణం తమసఃపరం।
బ్రహ్మానందంసదాపశ్యాన్ కథంబధ్యేతకర్మణా ॥

అనగా అఖండసచ్చిదానందలక్షణంబై అజ్ఞానాంధకారంబున కంటె విలక్షణంబైనబ్రహ్మంబుతానను ఆనందమునెల్లప్పుడు అనుభవిం చుచున్నవాడై పుణ్యపాపకర్మములచేత నెట్లు బంధింపబడును? అనగా బంధింపఁబడడు.

పద్యం॥ ఆపాపలవిహారణములు।తీపులుపుట్టింపమఱియున్ తేకువ లేక। ఆగోపాలసతులునున్ను।వ। నేపనులుమఱచియుండిరీక్షణపరులై॥

అనగా బ్రహ్మవిద్యాభ్యాసులు ప్రకృతిపురుషుల విచారణలు నిరతిశయానందమును పుట్టింపుచుండగా జననమరణాదిభయములు లేని వారై బ్రహ్మనిష్ఠయందలి ప్రేమచేత సద్గురునియేవీక్షించుచు చతుర్ద శేంద్రియవ్యాపారంబులను మఱచియుండు నప్పుడు, గురుండనుమరల

శ్లో॥ ఆత్మానంరథినంవిద్ధి శరీరంరథమేవతు।
బుద్ధించసారథింవిద్ధి మనఃప్రగ్రహమేవచ ॥

2. ఇంద్రియాణిహయాన్యాహుః విషయాంతేషుగోచరాన్।
ఆత్మేంద్రియమనోయుక్తం భోక్తేత్యాహుర్మనీషిభిః ॥

అనగా జ్ఞానేంద్రియ కర్మేంద్రియములనెడుగుఱ్ఱములును సంకల్ప వికల్పాత్మకమనస్సునెడుపగ్గమును శబ్దాదివిషయములనెడు సంచారస్థళ మును బుద్ధియనెడిసారథియు ప్రాణాదిదశవాయువులనెడు యిరుసును ధర్మ అధర్మములనెడు చక్రములుఁగల శరీరమనెడురథమువీూద అకర్త అభోక్త అసంగుఁడునునైన ఆత్మారాముఁడు కర్తభోక్త సంగుఁడు అను అభిమానముగలవానివలె తోపింపఁజేయుచుకూర్చుండి సర్వేంద్రియ

ములచేత తనకిష్టములైన సర్వవిషయములను అనుభవింపకయే అనుభవింపుచున్నవానివలె తోచుచుండును. ఇట్టి అసంగచైతన్యుఁడైన ఆత్మారామునియొక్క శుశ్రూషకొరకు తనచేత నేసృజింపబడిన మనోబుద్ధీంద్రియాదులు సార్థకములని భావించి «బ్రహ్మైవాహమస్మి» యను దృఢప్రజ్ఞగలిగి ముక్తికాంతను చేబట్టి నిరంతరము సద్గురుసేవారతులై సుఖింపవలయు. ఇట్లు పరబ్రహ్మమే నేనని అనుసంధానముఁ జేయుటయే సాంఖ్యయోగఫలమని బోధింప, శిష్యుండు మంగళముపాడుట:—

ద్రావిడకీర్తన. రాగం-కేదారగౌళ-తాళం-ఆది.

1. శ్రీరామరాజయజయ-సీతామనోహరా - కారుణ్యసాగరా-కరుణానిదేహీ॥

2. భవనైప్పొట్రిపంకజసం-భవనైప్పొట్రిపరంపొరుళాం-ఇవనైప్పొట్రివయిరుడైయాళ్-ఎన్నతవంశెయ్‌దాళో॥ శ్రీ॥

3. మనైయాళాంమైథిలియై-మనమగిళ్‌న్దుమరువుంవగై - యెన్నైయాళుం ఇవనైప్పొట్రాళ్ - ఎన్నతవంశెయ్‌దాళో॥ శ్రీ॥

4. అంగుం ఇంగుం అనైత్తులగుం అణువాయుళ్లడక్కోణ్డుం-ఎంగుంబనాయ్ ఇవనైప్పొట్రాళ్ - ఎన్నతవంశెయ్‌దాళో॥ శ్రీ॥

5. ఇన్నవిధంఎనుశ్రైక్క - ఇతరమిల్లైయెనిరుక్క - ఎన్న శొల్వేన్ ఇవనైప్పొట్రాళ్ - ఎన్నతవంశెయ్‌దాళో॥ శ్రీ॥

6. సతతంచిన్నసామిదాసన్-సంతోషిక్కసదయనాగి-ఇదయం వన్దాన్ ఇవనైప్పొట్రాళ్- ఎన్నతవంశెయ్‌దాళో॥ శ్రీ॥

శ్రీకృష్ణఃప్రీయతాం. ఓం తత్ సత్.

అమనస్కయోగము.

ద్రావిడవృత్తము.

ఐయ్యానేయెనదు లేని ద్రనంతజన్మంగళాండ
మెయ్యానే యుపదేశిక్క వెళివన్దగురువేపోట్రి
ఉయ్యావేము క్తినల్గుం ఉదవిక్కోరుదవినాయేన్
శెయ్యావేణ్రనుంకాణేన్ తిరువడి పోట్రిపోట్రి॥

పద్యము॥ ఏపరమేశ్వరుఁ జగములిన్నిటిఁగప్పినమాయగప్పఁగా॥ నోపకపారతంత్ర్యయమున నుండుమహాత్మకయిట్టినీకు । నుద్దీపితభద్ర మూర్తికి స్సుధీజనరక్షణవర్తికిఁ దనూ । తాపముఁనాయమ్రొక్కెద ను ధారతపోధనచక్రవర్తికిఁ॥

భావము॥ ఏపరమపురుషుఁడు లోకములనన్నిటిని యావరించి మోహింపజేయునట్టిమాయ తన్నావరింపలేక నతనికిలోఁబడియుండగా తాను కల్యాణగుణపరిపూర్ణుఁడైప్రకాశించుచు నేకాంతభక్తితో తన్ను నారాధించు విజ్ఞానముగలవారి నానందింపఁజేయుచు నధికతపస్సుచే శ్రేష్ఠులైనవారికెల్ల ప్రభువునైనసద్గురునికి దేహతాపములుతొలఁగ సదా మ్రొక్కి కృతకృత్యులైసుఖించు సచ్ఛిష్యులకు, సద్గురుండు

ద్రావిడవృత్తము.

పారాదిఅణ్డమెలాం పడర్న్దనల్లలంపోల్ పార్తనైయేముఴివిల్ నిన్రుపారైపదానిన్ర। దారాలుమఱియాద స్తత్తనోర్అదువాయంగిరునీ యెజ్గిరిన్దుం అదువానైకణ్డాయ్ । పూరాయమాగవుంనీ మట్రోర్నైర్ విరిత్తు ప్పలంబాదే చంచలమాయ్బ్బుద్ధియై నాట్టాదే। ఓరాదేయ్యెనైర్ యుం నీమున్నిలైనైయ్యాదే ఉళ్ళబడి ముడియమెలాం ఉళ్ళబడికాణే.

ద్రావిడకీర్తన. రాగం-బ్యాగ్-తాళం-ఆది. నోండిచ్చిన్దు మెట్టు.

